# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 151 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం, 30 ఏప్రిల్ 2026 | పేజీలు : 2




**ఓటరు మ్యాపింగ్ శాతాన్ని మరింత పెంచాలి**

- డిప్యూటీ సీఈఓ పద్మావతి

2



## ఎంపీ లాడ్స్ నిధులను సద్వినియోగం చేసుకోవాలి

- **వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, మన చౌరాస్తా :** ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా మంజూరైన పనులను త్వరగా, నాణ్యతతో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఎంపీ లాడ్స్ పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పనులకు సంబంధించిన పురోగతిపై సమగ్రంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సీసీ రోడ్లు, పాఠశాలల మరమ్మతులు, వీధి దీపాలు (హైమాస్ట్ లైట్స్), మరుగుదొడ్లు, ఆర్ఓ ప్లాంట్లు, విద్యుత్, కమ్యూనిటీ హాల్ వంటి అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ మేరకు మిగతా పనులు కొనసాగుతున్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఇప్పటికే పూర్తయిన పనులను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అదే విధంగా పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా, సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో సీపీఓ చినకోట్యా నాయక్, ఈఈ పీఆర్ శ్రీనివాస రావు, మిషన్ భగీరథ (ఇంట్రా) శ్రీకాంత్, బచ్చన్నపేట, పాలకుర్తి, జనగామ, నర్మెట్ట ఎంపిడిఓలు, జనగామ మునిసిపల్ మేనేజర్ రాములు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# సత్తా చాటిన 'గౌతమ్ మోడల్ స్కూల్'




**జనగామ, మన చౌరాస్తా :** జనగామలోని గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు SSC 2026 వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేశారు. పాఠశాల విద్యార్థిని ఎల్. హరిప్రియ 600 మార్కులకు 583 మార్కులు సాధించి జిల్లా స్థాయి ర్యాంకుతో పాటు స్కూల్ టాపర్‌గా నిలిచింది. అలాగే బి. శ్రావణ భార్గవి 570/600 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. పాఠశాలలో పరీక్షలకు హాజరైన విద్యార్థుల్లో 60% కంటే ఎక్కువ మంది 500 మార్కులకు పైగా సాధించి అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మోతె సురేందర్ రెడ్డి మరియు ప్రిన్సిపాల్ MD అహ్మద్ పాషా మాట్లాడుతూ, విద్యార్థుల విజయానికి కారణమైన ఉపాధ్యాయ బృందానికి, నిరంతరం ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అంతా విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. టాపర్లుగా నిలిచిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. వరుసగా ఉన్నత ఫలితాలు సాధిస్తున్న గౌతమ్ మోడల్ స్కూల్ పట్ల తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నిరుపేదల సొంతింటి కల సాకారం

**వరంగల్, మన చౌరాస్తా :** నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా వరంగల్ 14వ డివిజన్ బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడుప మహేష్ ఈ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. గత ప్రభుత్వ వైఫల్యాలపై ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇళ్ల కేటాయింపుల్లో భారీగా అవకతవకలు జరిగాయని విమర్శించారు. ప్రజా పాలనలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నాయకత్వంలో ప్రస్తుతం ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా కేవలం పేదరికాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకుని లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు సౌరం బుచ్చమ్మ, ప్రభాకర్, పత్రి రాజేష్ , ఎండి జావిద్, అడప నాగలక్ష్మి, ఏకాబ్రాచారి, పులిచేరి రాధాకృష్ణ, కడెం కుమార్, కోగిల సుధాకర్, దస్రు నాయక్. తిరుపతి పాల్గొన్నారు.






## బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు

**జనగామ, మన చౌరాస్తా :** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయి దాదాపుగా 8000 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రం లో SC. ST. బీసీ. మైనారిటీ విద్యార్థుల కు విద్యను దూరం చేసే కుట్ర జరుగుతుందని వెంటనే రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఈ రోజు BRSV రాష్ట్ర పిలుపులో భాగంగా విద్యాసంస్థల బంద్ నేపథ్యంలో ఈరోజు తెల్లవారుజామున అక్రమ అరెస్టు చేసి జనగామ పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం జరిగింది. ఈ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ప్రపంచంలో ఏ ప్రభుత్వ అయినా విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వం సాగిన చరిత్ర లేదని రేవంత్ రెడ్డి సర్కార్ తెలుసుకోవాలని వెంటనే బకాయిలు విడుదల చేయాలని BRSV నాయకులు డిమాండ్ చేశారు.



### జిల్లాలో ఓటరు మ్యాపింగ్ శాతాన్ని

# మరింత పెంచాలి

- **వలసదారుల వివరాలపై శ్రద్ధ వహించాలి**
- **డబుల్ మ్యాపింగ్ ప్రక్రియపై జాగ్రత్తగా వ్యవహరించాలి**
- **డిప్యూటీ సీఈఓ పద్మావతి**

**జనగామ, మన చౌరాస్తా :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియలో భాగంగా జిల్లాలో ఓటరు మ్యాపింగ్ శాతాన్ని మరింతగా పెంచాలని డిప్యూటీ సీఈఓ పద్మావతి పేర్కొన్నారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి హైదరాబాదు సీఈఓ కార్యాలయం నుంచి జిల్లాకు విచ్చేసిన డిప్యూటీ సీఈఓ పద్మావతి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియ పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్‌మ్యాప్డ్ ఎలక్టోరల్ జాబితా గుర్తింపును సమగ్రంగా నిర్వహించేందుకు పలు ముఖ్య సూచనలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఈఓ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్‌మ్యాప్డ్ ఎలక్టోరల్స్ పై ప్రత్యేక దృష్టి సారించాల్సిందిగా ఆదేశించారు. అర్బన్, గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి (డోర్ టు డోర్ విజిట్) వివరాలను సేకరించాలని, ముఖ్యంగా వలసదారుల (మైగ్రెంట్స్) వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. బీఎల్ఓల (BLOs) ద్వారా ఫారం7 ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాల్సిందిగా సూచించారు. డబుల్ మ్యాపింగ్ వంటి సమస్యలను గుర్తించి, పరిష్కారంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఈ మేరకు నిర్దేశిత సమయంలోగా మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అదే విధంగా ప్రతి ఓటరు హక్కు పోకుండా మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ.. ప్రతి మండల స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక (ప్లాన్ ఆఫ్ యాక్షన్) సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీధర్, అన్ని మండలాల తహసీల్దార్లు, తొర్రూరు, సిద్దిపేట, ధర్మసాగర్ తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.







## ముగ్గురు ఇన్స్ స్పెక్టర్లకు డీఎస్పీలుగా పదోన్నతులు

**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో ముగ్గురు ఇన్స్పెక్టర్లకు డీఎస్పీలుగా పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతి పొందిన వారిలో హనుమకొండ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్గా పనిచేస్తున్న గొర్ల సీతారెడ్డి, టాస్క్ ఫోర్స్ ఇన్స్ స్పెక్టర్ సార్ల రాజు, ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఇన్స్ స్పెక్టర్ బోలగాని శ్రీనివాస్ గౌడ్ వున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 మంది ఇన్స్ స్పెక్టర్లకు డీఎస్పీలుగా పదోన్నతి లభించింది.



## తాళ్ల సురేష్ రెడ్డికి సన్మానం

**జనగామ, మన చౌరాస్తా :** బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా ఏడున్నర సంవత్సరాలు (పదవి కాలం ముగిసిన) సందర్భంగా తాళ్ల సురేష్ రెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ధర్మపురి శ్రీనివాస్ మున్సిపల్, మాజీ కౌన్సిలర్ ఊళ్లేంగుల నరసింహ (ఠాక్రే), మాజీ మైనార్టీ అధ్యక్షులు సలీం బాయ్, బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ స్టేట్ లీడర్ ఎండి గులాం, నాయకులు ఎండి యాకుబ్ బాయ్, నాయకులు అయ్యప్పరాజు తదితరులు పాల్గొన్నారు.